ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 31.07.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేరళ లోని వయనాడ్ జిల్లా లో భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 120 కు పెరిగింది.
2. కేరళకు సహాయ, పునరావాసానికి సంబంధించి అన్ని విధాల సహకరిస్తామని కేంద్రం హామి ఇచ్చింది.
3. లెబనాన్ రాజధాని బీరూట్ పై ఇజ్రాయెల్ వైమానిక దాడులను ప్రారంభించింది.
4. శ్రీలంకతో జరిగిన 3 టి-20ల సిరీస్ ను భారత్ క్లీన్ స్వీప్ చేసింది.

**WAYANAD- LANDSLIDE**

కేరళ లోని వయనాడ్ జిల్లా లో భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 120 కు పెరిగింది. 400 మందిని రక్షించారు. మృతుల్లో 34 మందిని గుర్తించామని, ముఖ్యమంత్రి పినరయి విజయన్ తిరువనంతపురంలో తెలిపారు. వయనాడ్ జిల్లాలోని మెప్పాడి, ముండక్కై, చురల్‌మల ప్రాంతాల్లో కొండచరియలు విరిగి పడటంతో వందల సంఖ్యలో గృహాలు ధ్వంసమయ్యాయి. అనేక వాహనాలు కొట్టుకుపోయాయి. చురల్‌మలలో కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. అనేక మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. వీరిని కాపాడేందుకు సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే ఎడతెరిపి లేని వర్షం కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. వరద , బురద ప్రవాహం లో కొట్టుకుపోయిన వారి ఆచూకీ కోసం సహాయక బృందాలు గాలింపు చేపడుతున్నారు. డ్రోన్లు , జాగిలాలతో అన్వేషణ సాగిస్తున్నారు. మరోవైపు, వయనాడ్ విపత్తు నేపథ్యంలో కేరళ ప్రభుత్వం రెండు రోజులు సంతాప దినాలుగా

ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తనతో మాట్లాడారనీ అన్ని విధాలా సాయం అందిస్తామన్నారని ముఖ్యమంత్రి విజయన్ తెలిపారు. వయనాడ్ లో 45 సహాయక పునరావాస  కేంద్రాలు ఏర్పాటు చేసి 3069 మందిని సురక్షిత స్థావరాలకు తరలించాలమని ఆయన తెలిపారు. మరోవైపు భారీ వర్షాల నేపధ్యంలో కేరళలోని ... ఇడుక్కి,మలప్పురం, పాలక్కడ్, త్రిశూర్, కోజికో, వయనాడ్, కన్నూర్, కసర గడ్, జిల్లాల్లో  భారత వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఎర్నాకులం, కొట్టాయం, అలప్పుజా, పాతానమిట్ట జిల్లాల్లో ఆరెంజ్ ఎలర్ట్ జారీ చేసారు.

NSD

**LS - RS - CENTRE LANDSLIDE**

కేరళకు సహాయ, పునరావాసానికి సంబంధించి అన్ని విధాల సహకరిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. రాజ్యసభలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ప్రకటన చేస్తూ 250 మందిని సురక్షిత స్థావరాలకు చేర్చినట్లు చెప్పారు. పరిస్థితులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని రాయ్ తెలిపారు. ఎన్డిఆర్ఫ్ కు చెందిన రెండు బృందాలు, డాగ్ స్క్వాడ్, రెండు ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్లతో రిస్క్ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని తెలిపారు. మరో మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటాయని మంత్రి తెలిపారు.

NSD

**PREZ- GOVERNORS CONFERENCE**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్ లో ఆగస్టు 2న గవర్నర్లతో జరిగే రెండు రోజుల సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల గవర్నర్లు హజరవుతారని రాష్ట్రపతి కార్యాలయం తెలిపింది. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు కూడా ఈ సదస్సుకు హాజరుకానున్నారు. నీతి ఆయోగ్ సిఈవో తో పాటు ప్రధానమంత్రి కార్యాలయ సీనియర్ అధికారులు, హోం మంత్రి కార్యాలయ అధికారులు సదస్సుకు హాజరవుతారు. కొత్తగా తీసుకొచ్చిన మూడు చట్టాల అమలు, ఉన్నత విద్యలో

సంస్కరణలు, ఇతర అభివృద్ధి అంశాలపై ప్రధానంగా చర్చిస్తారు.

**NSD**

**MORN. VIETNAM PM VISIT**

వియత్నాం ప్రధానమంత్రి పామ్ మిన్ చిన్ భారత్ లో మూడురోజుల పర్యటనకోసం కొత్త ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర సహాయ మంత్రి పవిత్రా మార్గరేటా స్వాగతం పలికారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణదీప్ జైశ్వాల్ తెలిపారు. వియత్నాం ప్రధానమంత్రి వెంట మంత్రులు, వాణిజ్య వేత్తల ఉన్నత స్థాయి బృందం కూడా భారత్ చేరుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తో పాటు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, విదేశాంగ మంత్రితో ఆయన వేర్వేరుగా సమావేశమవుతారు. ఈ పర్యటనతో రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని భావిస్తున్నారు.

**NSD**

**LS-PM KISAN**

ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 11 కోట్ల మంది రైతులకు , 3.24 లక్షల కోట్ల రూపాయల మేర లబ్ధి చేకూరిందని కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లోక్ సభలో లిఖితపూర్వకంగా తెలిపారు. ఈ ఏడాది జూన్ లో పిఎం కిసాన్ 17 వ విడత ద్వారా 9.26 కోట్ల కుటుంబాల కు, 20 వేల కోట్ల రూపాయలు విడుదల చేశామని అన్నారు.

NSD

**LS- PLI- STATES**

దేశంలోని 27 రాష్ట్రాలు ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం PLI ద్వారా ప్రయోజనం పొందాయని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ లోక్ సభలో తెలిపారు. 65 శాతం వరకు ఏసీ విడి భాగాలు భారత్ లోనే తయారవుతున్నాయని , ఇది ఆహ్వానించదగ్గ

పరిణామమని మంత్రి చెప్పారు. PLI పథకం సానుకూల ఫలితాలను ఇస్తోందని , సబ్సిడీ మిగిలిపోవడంతో.. మరోసారి ఈ పథకాన్ని పొడిగిస్తున్నట్లు తెలిపారు.

NSD

**CRICKET T-20-IND-SL**

శ్రీలంకతో జరిగిన 3 టి-20ల సిరీస్ ను భారత్ క్లీన్ స్వీప్ చేసింది. పల్లెకెల్ లో జరిగిన మూడో టి20 మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. 138 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి సరిగ్గా 137 పరుగులే చేయడంతో మ్యాచ్ టై అయింది. సూపర్ ఓవర్లో లంక 2 పరుగులకే 2 వికెట్లు కోల్పోవడంతో ఇన్నింగ్స్ ముగిసింది. సూర్య తొలి బంతికే ఫోర్ కొట్టడంతో మ్యాచ్ భారత్ సొంతమైంది. సుందర్ 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ 'గా నిలిచాడు. రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ శుక్రవారం ఆరంభమవుతుంది.

**NSD**

**PARIS OLYMPICS- TUESDAY**

పారిస్ ఒలింపిక్స్ లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్డ్ టీం విభాగంలో భారత షూటర్లు మనుభాకర్, సరబ్ జోత్ సింగ్ కాంస్య పతకం సాధించారు. దక్షిణ కొరియా జంట జిన్ , ... లీ-వోన్హో తో జరిగిన కాంస్య పతక పోరులో 16-10 తేడాతో గెలుపొందారు. స్వాతంత్ర్యం సాధించిన తర్వాత ఒకే ఒలింపిక్స్ లో రెండు పతకాలు సాధించిన భారత అథ్లెట్ గా మను బాకర్ చరిత్ర సృష్టించారు. ఆదివారం జరిగిన 10 మీ. ఎయిర్ పిస్టల్ మహిళల విభాగంలో మను కాంస్యం సాధించారు. మరోవైపు పురుషుల డబుల్స్ బ్యాడ్మింటన్ లో భారత షట్లర్లు సాత్విక్ సాయిరాజ్ రాంకీ రెడ్డి- చిరాగ్ శెట్టి జోడి ఇండోనేషియాకు చెందిన ఫజర్ అల్ఫియాన్, మహ్మద్ రియాన్ జోడీని వరుస సెట్ లలో ఓడించి క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నారు. మరోవైపు హాకీలో ఐర్లాండ్ జట్టుపై భారత జట్టు 2-0 గోల్స్ తేడాతో విజయం సాధించింది. భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ రెండు గోల్స్ చేశారు. ఆర్చరీలో భారత్ కు చెందిన భజన్ కౌర్ ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నారు. టెబుల్ టెన్నిస్ లో మనికా బాత్రా ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నారు. ఫ్రాన్స్

కు చెందిన ప్రితికాను 11-9, 11-6,11-9,11-7 తేడాతో ఓడించి ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్న తొలి టేబుల్ టెన్నిస్ ప్లేయర్ గా చరిత్ర సృష్టించారు. మరోవైపు ఎయిర్ పిస్టల్ మిక్స్ డ్ టీం విభాగంలో కాంస్యం సాధించిన మను బాకర్ , సరబ్ జిత్ సింగ్ ల పై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది. వీరిద్దరికీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలిపారు. ఒకే ఒలింపిక్స్ లో రెండు పతకాలు సాధించిన తొలి మహిళా షూటర్ గా మను భాకర్ చరిత్ర సృష్టించి దేశాన్ని గర్వపడేలా చేశారని రాష్ట్రపతి ప్రశంసించారు. మనుబాకర్, సరబ్ జోత్ సింగ్ ప్రదర్శనను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ మెచ్చుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా పతకం సాధించిన షూటర్లకు శుభాకాంక్షలు తెలిపారు. భారత షూటర్లు దేశాన్ని గర్వపడేలా చేశారని అన్నారు. పతక సాధనలో అద్భుత నైపుణ్యాలు , బృంద ప్రదర్శన చేశారని మెచ్చుకున్నారు. వరుసగా రెండో ఒలింపిక్ పతకం సాధించడం మను బాకర్ నిబద్ధతను, నిలకడైన ప్రదర్శనను తెలియజేస్తున్నాయని అన్నారు.

**NSD**

**PARIS OLYMPICS-TODAY'S EVENTS**

పారిస్ ఒలింపిక్స్ లో మహిళల సింగిల్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో భాగంగా పివి సింధు, ఎస్టోనియాకు చెందిన క్రిస్టిన్ తో తలపడతారు. పురుషుల సింగిల్స్ లో లక్ష్య సేన్ ఇండోనేషియాకు చెందిన జోనాతన్ క్రిస్టీతో తలపడతారు. హెచ్ ఎస్ ప్రణోయ్ వియత్నాం కు చెందిన లీ తో తలపడతారు. టేబుల్ టెన్నిస్ లో ఆకుల శ్రీజ, సింగపూర్ కు చెందిన జియాన్ జింగ్ తో తలపడతారు. ఆర్చరీలో తరుణ్ దీప్ రాయ్, దీపికా కుమారీ బరిలోకి దిగుతారు. షూటింగ్ లో భారత్ కు చెందిన ఐశ్వరి ప్రతాప్ సింగ్ తోమర్ 50 మీటర్ల రైఫిల్ పోటీల్లో తలపడతారు.

**NSD**

**NT. ISRAEL- LEBANON ATTACK**

లెబనాన్ రాజధాని బీరూట్ పై ఇజ్రాయెల్ వైమానిక దాడులను ప్రారంభించింది. హెజ్‌బొల్లా కమాండర్ ఫాద్ షుకర్ లక్ష్యంగా బీరుట్ పై ఇజ్రాయెల్ క్షిపణులతో దాడికి దిగింది.

ఇజ్రాయెల్‌లోని గోలన్ హైట్స్ లో గత శనివారం హెజ్‌బొల్లా దాడితో ఫుట్‌బాల్ ఆడుతున్న 12 మంది చిన్నారులు, యువత మృతి చెందడానికి ప్రతీకారంగా ఈ దాడి జరిపినట్లు తెలిపింది. లెబనాన్ పై తీవ్ర ప్రతికార దాడులు తప్పవని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఇటీవల హెచ్చరించారు. మరోవైపు ఇజ్రాయెల్ క్షిపణి దాడుల హిజ్బుల్లా కమాండర్ ముసిన్ షుక్‌ తప్పించుకున్నట్లు సమాచారం.

**NSD**

**BANGLADESH BAN:**

బంగ్లాదేశ్ ప్రభుత్వం జమాతే ఇస్లామే తో పాటు దాని అనుబంధ విద్యార్థి విభాగం ఇస్లామి ఛత్రా శిబిర్ ను నిషేధించింది. నిషేధం రేపట్నుంచి అమలులోకి వస్తుందని బంగ్లాదేశ్ న్యాయ శాఖ మంత్రి అనిసుల్ హక్ తెలిపారు. ఈ రెండింటిని నిషేధించాలంటూ అవామీ లీగ్ నేతృత్వంలో 14 పార్టీల కూటమి ఏకగ్రీవంగా డిమాండ్ చేయడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

**NSD**